# TS - TET - GRAND TEST

**Time : 2½ Hrs** **Marks : 150**

**1. పెరుగుదల – వికాసంపై అవగాహన ఉపాధ్యాయునికి ఏ విధమైన శక్తినిస్తుంది?** ( )

1) బోధించునపుడు విద్యార్థుల భావోద్వేగాలపై నియంత్రణనిస్తుంది.

2) భిన్న విద్యార్థులకు బోధించే విధానాన్ని స్పష్టపరుస్తుంది.

3) విద్యార్థులు వారి జీవితాలను ఎలా మెరుగుపరుచుకోవచ్చో తెలియజేయవచ్చు.

4) నిష్పక్షపాతంగా బోధనావృత్తిని నిర్వహించుటకు తోడ్పడుతుంది.

**2. మానవ జీవితానికి తొలిమెట్టు** ( )

1) శుక్రకణం 2) అండం 3) జైగోట్ 4) నవజాత శిశువు

**3. అనుకరణ చాలా ఎక్కువగా ఉండే దశ** ( )

1) ఉత్తర బాల్య దశ 2) కౌమార దశ 3) పూర్వ బాల్య దశ 4) శైశవ దశ

**4. జైవిక ప్రాణిగా పుట్టిన వ్యక్తి మానవుడిగా పరివర్తనం చెందే ప్రక్రియను సామాజిక వికాసం అని తెలిపినది ఎవరు?** ( )

1) హార్లాక్ 2) గారెట్ 3) పియాజే 4) సోరెన్‌సన్

**5. పియాజే ఇంద్రియ చాలక దశలోని ఉపదశలు** ( )

1) నాలుగు 2) ఆరు 3) ఐదు 4) రెండు

**6. క్రింది వానిలో సరైన దానిని గుర్తించండి.** ( )

1) కోల్బర్గ్ నిజమైన అధ్యయనాలు బాలలపైనే నిర్వహించడం జరిగింది.

2) కోల్బర్గ్ అధ్యయనాలలో లోపం ఉన్నట్లు గిల్లిగాన్ గ్రహించాడు

3) అన్ని వికాసాలలో కెల్లా నైతిక వికాసం క్లిష్టమైనది

4) పైవన్నీ

**7. చామ్‌స్కీ ప్రకారం భాషా వికాసానికి కారణం?** ( )

1) పరిసరాలు 2) అభ్యసనం 3) పరిణతి 4) పెరుగుదల

**8. వైయుక్తిక భేదాలకు ప్రధాన కారణము** ( )

1) అనువన్శికత 2) పరిసరాలు 3) అనువంశికత మరియు పరిసరాలు 4) వయసు, జాతి

**9. వెష్లర్ ప్రకారం ప్రజ్ఞకానిది** ( )

1) ప్రయోజనాత్మకంగా ప్రవర్తించడం 2) హేతుబద్ధంగా ఆలోచించడం

3) సృజనాత్మకత కలిగిఉండడం 4) మారిన పరిసరాలకు సర్దుబాటు చేసుకోవడం

**10. శిక్షణ ద్వారా ప్రత్యేక జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని పొందగలిగే లక్షణం, లక్షణాల సమూహం లేదా స్థితి** ( )

1) ప్రజ్ఞ 2) వైఖరి 3) సహజసామర్థ్యం 4) అభిరుచి

**11. ద ఎలిమెంట్స్ ఆఫ్ పర్సనాలిటీ గ్రంథకర్త** ( )

1) స్కిన్నర్ 2) వాట్సన్ 3) శాండిఫర్డ్ 4) ఆల్‌ఫోర్ట్

**12. నిబంధన సహిత, నిబంధన రహిత ప్రతిచర్యలు దీని ఆధీనంలో జరుగును.** ( )

1) కేంద్రీయ నాడీ వ్యవస్థ 2) ప్రత్యక్ష నాడీ వ్యవస్థ

3) స్వయం చోదిత నాడీ వ్యవస్థ 4) పరిధీయ నాడీ వ్యవస్థ

LIVEWORKSHEETS